నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 01, డిసెంబర్ 2023 పేజీలు: 04



## అచ్చంపేటలో

# ఎన్నికలు ప్రశాంతం

## పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఘర్షణ, లాఠీఛార్జి





### పోలింగ్ స్టేషన్‌ల వద్ద భారీ బందోబస్తు

- బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు ఓటు హక్కును వినియోగించుకున్న నేతలు
- గతంలో ఎన్నడూ లేనంతగా చెంచుపెంటలో పోలింగ్ బూత్‌లు
- నాగర్ కర్నూల్‌లో అత్యధికంగా పోలింగ్ శాతం నమోదు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ నవంబర్ 30:

**ఉమ్మడి** మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా 75 శాతం పోలింగ్ కావడం జరిగిందని ఆయా జిల్లాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. నాగర్ కర్నూల్ లో 72.25%, కొల్లాపూర్ లో 69.84%, అచ్చంపేట 70.4% సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ అయ్యా ఉన్నారు. గతంలో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో ఎన్నికల వేడి వాతావరణం మరింతగా పెరిగింది. ఇరు పార్టీల అభ్యర్థులు తమ ఓటు బ్యాంకు పెంచుకునేందుకు పట్టణ ప్రాంతాలలో బ్రతుకు జరుగు కోసం వెళ్లిన వారిని స్వయంగా వాహనాలు ద్వారా గ్రామాల

మిగతా 2లో..



## నల్లమల్ల ఆదివాసీ గూడాల్లో

# ఓటింగ్ సౌకర్యం

- తొలిసారి ఓటేసిన ఆదివాసీలు..
- చెంచుపెంటల్లో సజావుగా ఎన్నికల పోలింగ్..




ఉమ్మడి అమ్రాబాద్ మండలం ప్రతినిధి–దాస శ్రీధర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 30

అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమల్ల లోతట్టు ప్రాంతంలోని లింగాల మరియు అమ్రాబాద్ మండల పరిధిలోని జీవిస్తున్న ఆదివాసి చెంచు గిరిజనులు ఏనాడూ స్థానికంగా ఓటు హక్కు వినియోగించుకోలేదు. గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ఎన్నికల కమిషన్

మిగతా 2లో..

# అచ్చంపేటలో ఎన్నికలు ప్రశాంతం

















(మొదటిపేజీ తరువాయి..)

కు రప్పించుకొని ఓట్ల శాతాన్ని పెంచేందుకు ఆయా పార్టీల నేతలు క్షేత్రస్థాయిలో ఓటరు మహాశయులను రప్పించుకున్నారు. గురువారం ఉదయం 6 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు సరళి ప్రశాంతంగా ఉండేందుకు భారీ పోలీసు బందోబస్తు నడుమ పోలింగ్ కేంద్రాల దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉన్నది. అచ్చంపేట నియోజకవర్గం లోని మన్ననూర్, అమ్రాబాద్, వంకేశ్వరం, తిమ్మాయిపల్లి గ్రామాలతో పాటు అక్కడక్కడ టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ వర్గీల మధ్య చిన్నపాటి ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు చాకచక్యంగా అల్లారు తలెత్తకుండా లాటించార్జి చేయడానికి ప్రయత్నించడంలో ఎక్కడి వాళ్ళు అక్కడ చెల్లాచెదురు అయ్యి వెళ్లిపోయారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో బార్డర్ లైన్ లను ఏర్పాటు చేయడం జరిగింది. బార్డర్ లేని దాటు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు నల్లమల్ల అడవులలో సహజీవనం కొనసాగిస్తున్న ఆదివాసి గిరి పుత్రుడు ఓటు వేయడానికి పట్టణ ప్రాంతానికి తీసుకువచ్చేవారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చెంచుపెంటలలో పోలింగ్ బూత్లను ఏర్పాటు చేసి ఓటు వేయించడం పై ఆదివాసు చెంచులు వర్షం వ్యక్తం చేస్తున్నారని జిల్లా యంత్రాంగం చెబుతుంది. గతంలో పోల్చుకుంటే ప్రస్తుతం ఆదివాసి చెంచు గుడాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం పట్ల ఓటు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకొని, మండలాలలో పర్యటిస్తూ ఓటింగ్ సరళి ఏ విధంగా ఉందని తమ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఇరుపార్టీల నేతలు ఘర్షణలు చేసుకోకుండా పోలీస్ యంత్రాంగం స్పెషల్ పార్టీ బృందంతో ప్రత్యేకంగా నిఘ ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటట్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారులు బూత్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ అచ్చంపేట నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

# నల్లమల్ల ఆదివాసీ గూడాల్లో ఓటింగ్ సౌకర్యం





(మొదటిపేజీ తరువాయి..)

సూచనల మేరకు ప్రజలకు అందుబాటులో ఓటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అందుకు అనుగుణంగా నల్లమల్ల లోతట్టు ప్రాంతంలోని లింగాల మరియు అమ్రాబాద్ మండల పరిధిలో ఉన్న ఫరహాబాద్, పుల్లాయపల్లి, మల్లాపూర్,ఈర్లపెంట, సంగిడి గుండాల తదితర గుడాలలో 9 పోలింగ్ బూత్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత మొన్నటి వరకు స్థానికంగా ఆదివాసి చెంచు గుడాలలో ప్రభుత్వాలు స్థానికంగా ఓటు సౌకర్యం కల్పించలేదు. ప్రస్తుతం గురువారం జరిగిన ఎన్నికల్లో మాకు స్థానికంగా ఓటు స్వేచ్ఛగా వేసుకునే సౌకర్యం కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.









# నల్లమల్ల అటవీ ప్రాంతంలోని 9 పోలింగ్ కేంద్రాల్లో ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్న చెంచు ఓటర్లు

- 9 ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు విధులు నిర్వహించిన ఎన్నికల సిబ్బందికి కలెక్టర్ ఉదయ్ కుమార్ అభినందనలులి
- పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లపై చెంచు ఓటర్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు
- 9 పోలింగ్ కేంద్రాల్లో 290 మంది ఓటర్లు
- 75% ఓటు హక్కును వినియోగించుకున్న చెంచులు

**ఉమ్మడి అమ్రాబాద్ మండలం ప్రతినిధి దాస శ్రీధర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 30**







నల్లమల అటవీ ప్రాంతంలో జీవనం గడుపుతున్న చెంచు గిరిజనులు తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవడానికి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకోవడంపై చెంచులు హర్షం వ్యక్తం చేశారు. చెంచుపెంటల్లో నూతనంగా ఏర్పా టు చేసిన తొమ్మిది పేలింగ్ కేంద్రాల పరిధిలోని చెంచు ఓటర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో దూర ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలకు 25 కి.మీ. దూరం వరకు కాలినడకన వెళ్లాల్సి రావడంతో అంతగా ఆసక్తి చూపేవారం కాదని వారు తెలిపారు. చెంచులు పూర్తి స్థాయిలో ఓటు హక్కును వినియోగించుకునేలా వారు నివాసం ఉంటున్న ప్రదేశంలోనే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. లింగాల మండలంలో ఏడు, అమ్రాబాద్ మండలంలో రెండు కొత్త పోలింగ్ కేంద్రాలను అటవీ ప్రాంతంలోని చెంచు పెంటల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లోని చెంచు ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ చెంచు ఓటర్లకు ప్రత్యేక చొరవ తీసుకొని చెంచు ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాటు చేశారు. అందుకు ఎన్నికల సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులను తాత్కాలికంగా ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియను రికార్డ్ చేయించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెంచుపెంటల్లో తొలిసారి ఏర్పాటు చేసిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా కొనసాగడంపై జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఎన్నికల సిబ్బందిని, ఓటు హక్కు వినియోగించుకున్న చెంచు ఓటర్లను అభినందించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న నాయకులు

**ఉమ్మడి అమ్రాబాద్ మండలం ప్రతినిధి-దాస శ్రీధర్( నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 30**



అమ్రాబాద్ మండలంలోని ప్రజలు గురువారం సర్వత్రిక ఎన్నికల సందర్భంగా ఉదయం 7 గంటల వరకే క్యూలైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ లో గల పోలింగ్ స్టేషన్ వద్ద ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారి మధ్య ఘర్షణ ఏర్పడింది. ఒక పార్టీ వారు పోలింగ్ ప్రభావితం చేసే పనిలో ఉన్నారని తెలియడంతో ఇరు పార్టీల చెందిన నాయకుల మధ్య తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి స్వల్ప లాఠీ చార్జీ చేశారు. అనంతరం గ్రామంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కొత్తగా ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు ఉత్సాహంతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు యువకుల సాయంతో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు.









# ఎన్నికల్లో ఆదరించిన ప్రజలకు విప్లవ జేజేలు

- సీపీఐ యంయల్ లిబరేషన్ అభ్యర్థి, రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా

**పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 30:**



పాలకుర్తి నియోజకవర్గం నుంచి సీపీఐ యంయల్ లిబరేషన్ అభ్యర్థిగా పోటీ చేసిన తనకు ఓట్లేసి అండగా నిలిచిన ప్రజానీకానికి విప్లవ జేజేలు తెలుపుతున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఉదయం 50 నెంబర్ పోలింగ్ బూత్ లో రమేష్ రాజా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పాలకుర్తి, రాయపర్తి, పెద్ద వంగర, తొర్రూరు, దేవరుప్పుల మండలాల్లోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా మామిండ్ల రమేష్ రాజా మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో కులం, మతం, ప్రాంతం, డబ్బుతో పాటు మద్యం ఓటర్లను తీవ్రంగా ప్రభావితం చేశాయని, ఆధిపత్య సామాజిక శక్తుల మధ్య పోరాటం నడిచిందని అన్నారు. మతతత్వ, అవినీతి, దోపిడి శక్తులకు వ్యతిరేకంగా ప్రజలు గుణపాఠం చెప్పేలా పోలింగ్ జరిగిందని వివరించారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఎర్రజెండా బిడ్డను, సీపీఐ (యంయల్) లిబరేషన్ పార్టీని ఆదరించి ప్రజలు ఓట్లు వేశారని, తమకు గౌరవప్రదమైన ఓట్లు లభిస్తాయని తెలిపారు. గతం కంటే ప్రస్తుత ఎన్నికల్లో తమకు రెట్టింపు ఓట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు నక్షత్రాల జెండా గుర్తుకు ఓట్లేసి ప్రజా ఉద్యమాలకు సంఘీభావం ప్రకటించిన వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక, సామాజిక శక్తులకు విప్లవ అభివందనాలు తెలియజేస్తున్నట్లు రమేష్ రాజా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు జీడి సోమయ్య, నాయకులు అనంతోజు రజిత, దుస్సా శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.